
# ఆడుదాం చేద్దాం నేర్చుకొందాం





ఒకటవ తరగతి

# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.క్ర.43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 08.05.2018 రోజు సమావేశంలో ఈ పాఠ్య పుస్తకమును 2018-19 విద్యాసంవత్సరం నుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం

## (ఆరోగ్యము మరియు శారీరక శిక్షణ, కార్యానుభవము, కళాశిక్షణ)

## ఒకటవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

SYS6PG

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలో విషయానుసారంగా ఇవ్వబడిన ఇతర QR CODE ల ద్వారా అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2018
పునర్ముద్రణ : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.
ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

**ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ అధ్యయన మండలి**

1. శ్రీ దేశ్‌పాండే ముకుల్ మాధవరావు
2. శ్రీమతి ఫాల్కే అర్చన మధుకర్
3. శ్రీ ఝాడె నిలేశ్ బాళాభావు
4. శ్రీమతి బుచడె జయశ్రీ కిసన
5. శ్రీ నాయిక్‌వడె విజయకాంత్ శివహరి
6. శ్రీమతి బెల్‌వలే జ్యోతి దీపక్
7. శ్రీ సంగ్రామే టికారామ్ గోపీనాథ్
8. శ్రీ కులకర్ణి జ్ఞాని భాలచంద్ర్
9. శ్రీ పాటిల్ రంగారావు శంకర్
10. శ్రీ పాటిల్ చంద్రశేఖర్ శాంతారామ్
11. శ్రీమతి కేదార్కర్ శివకన్య నివృత్తిరావు
12. శ్రీమతి నాంద్‌ఖిలే ఉజ్వల లక్ష్మణ్
13. శ్రీమతి గుడె మంగళ సోమ్‌నాథ్
14. శ్రీ శహానే శంకర్ జనార్దన్‌రావు

**కార్యానుభవము అధ్యయన మండలి**

1. శ్రీ పార్థే ప్రకాశ్ కార్భారీ
2. శ్రీ పాటిల్ దత్తాత్రయ్ దాదూ
3. శ్రీమతి లోఖండే ప్రతిభ ఈశ్వర్
4. శ్రీ భగత్ జగన్నాథ్ శ్రీరంగ్
5. శ్రీమతి ముళిక్ జయమాల జగదీశ్
6. శ్రీమతి మామిల్‌వాడ్ స్మిత విజయ్
7. శ్రీ దిసలే రణజిత్ సింగ్ మహాదేవ్
8. శ్రీ భదాణే జితేంద్ర వేదూ
9. శ్రీ కినార్కర్ అశ్విన్ సుధాకర్‌రావు
10. శ్రీ మోద్వే అరవింద్ బన్సీ
11. శ్రీ సోర్తే చాంగ్‌దేవ్ ఖుశాల్
12. శ్రీ తాంబే రూపేశ్ భాగురామ్
13. శ్రీ పటేల్ రజియా గులామ్ హుసేన్
14. శ్రీ వినీత్ అయ్యర్

**కళా అధ్యయన మండలి**

1. శ్రీ దేసాయి సునిల్ హిందురావు
2. శ్రీ నేత్కే ప్రకాశ్ భావుసాహెబ్
3. శ్రీమతి బన్సోడ్ కల్పన ఉదయరాజ్
4. శ్రీ పాటిల్ హిరామన్ పుండలీక్
5. శ్రీమతి కదమ్ ప్రతిభ జతిన్
6. శ్రీమతి పోహరే సాధన శ్రీకాంత్
7. శ్రీమతి మాళీ ప్రవీణ్ శాంతారామ్
8. శ్రీమతి చించోలీకర్ అంజలి నామ్‌దేవ్‌రావు
9. శ్రీమతి డోంగరే మనాలి సందీప్
10. శ్రీ అశఫాక్‌ఖాన్ సీద్ ఖాన్ పింజరీ
11. శ్రీ జాధవ్ అమోల్ భీమ్‌రావు
12. శ్రీమతి ఓగలే మనోరమా విశ్వనాథ్
13. శ్రీ హొండే శివాజీ వినాయక్‌రావు
14. శ్రీమతి హరగుడే నితాలి సంభాజీ
15. శ్రీ గాడేకర్ విశ్వనాథ్ దత్తాత్రయ్
16. శ్రీ సాల్వే విష్ణు సురేశ్‌రావు

**ఆహ్వానితులు**

శ్రీ జీ.ఆర్ పట్వర్ధన్, ప్రా. సరోజ్ దేశ్‌ముఖ్, శ్రీ జ్ఞానేశ్వర్ ఘుడ్గే, శ్రీ అమోల్ బోధే

**ముఖచిత్రం**

శ్రీ సునిల్ దేసాయి, శ్రీమతి ప్రజ్ఞ కాళే

**చిత్రములు మరియు అలంకరణ**

శ్రీ శ్రీమంత్ హొన్‌రావు
శ్రీ ప్రతాప్ జగతాప్
శ్రీమతి జ్యోతి కెంగార్
శ్రీమతి పల్లవి దేవరే
శ్రీ భూషణ్ రాజే
శ్రీ సంజయ్ బుగ్టే

**ప్రకాశకులు**

**శ్రీ వివేక్ ఉత్తమ్ గోసావి,**
**నియంత్రకులు,**
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ,
ప్రభాదేవి, ముంబయి-25.

**సంయోజకులు** : **డా. అజయ్‌కుమార్ లోళగే**
విశేషాధికారి కార్యానుభవం, I/C విశేషాధికారి కళ,
విశేషాధికారి ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ,
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ, పుణె

**అనువాదం** : శ్రీ శంకరయ్య బాలయ్య బొడ్డు
శ్రీ దొంతుల లక్ష్మీనారాయణ

**సమీక్ష** : శ్రీ సుదర్శన్ రామచంద్రం కుస్మ
శ్రీ దొంతుల లక్ష్మీనారాయణ

**పునస్సమీక్ష** : శ్రీ విజయభాస్కర్ రెడ్డి భూమనపల్లి

**అనువాద సంయోజకులు** : **డా. శ్రీమతి తులసీ భారత్ భూషణ్**
విశేషాధికారిణి-తెలుగు, పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

**అక్షర కూర్పు** : **విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె**

**నిర్మితి** : **శ్రీ సచ్చితానంద్ ఆఫళే,** ముఖ్యనిర్మితి అధికారి
**శ్రీ ప్రభాకర్ పరబ్,** నిర్మితి అధికారి
**శ్రీ శశాంక్ కణికదళే,** సహాయకనిర్మితి అధికారి

**కాగితం** : 70 జి.యస్.యమ్. క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశం** :

**ముద్రకులు** :

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

**బాల మిత్రులారా!**

ఒకటవ తరగతిలో మీకందరకు స్వాగతం. **'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం'** అను ఈ పాఠ్యపుస్తకము మీకు అందిస్తున్నందులకు చాలా ఆనందంగా ఉన్నది.

బాలమిత్రులారా! మీకు బాగా ఆడుకోవాలనిపిస్తుంది, కొత్త విషయాలు నేర్చుకోవాలనిపిస్తుంది, మంచి మంచి వస్తువులను సొంతంగా తయారు చేయాలనిపిస్తుంది, పాటలు పాడాలనిపిస్తుంది, అవునా? అందుకోసమే ఈ పుస్తకం. ఇందులో చాలా చిత్రాలు ఉన్నాయి. వాటి ద్వారా మీకు ఏ ఆటను ఎలా ఆడాలో తెలుస్తుంది. పాటలు పాడటం, ఏదేని వాద్యం వాయించటం, చిత్రాలు గీసి వాటికి రంగులు వేయటం, నృత్యం, నాటకం వంటి కళలను మీరు నేర్చుకొంటారు. కాగితంపంఖా, బొమ్మలు, ఆటవస్తువులు వంటి మంచి వస్తువులు మీరు స్వయంగా తయారు చేయగలుగుతారు. అందుకోసం మీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తరగతిలోని మిత్రులు మీకు సహాయం చేస్తారు.

ఆటలవలన మీరు దృఢంగా, ఆరోగ్యవంతులుగా అవుతారు. ఏదేని కళ నేర్చుకొంటే మీరు స్వయంగా ఆనందం పొందుతూ, ఇతరులకు కూడా ఆనందం పంచగలుగుతారు. వివిధ రకాల అందమైన వస్తువులు స్వహస్తాలతో తయారు చేసి వాటిని ఒక చిరు ప్రదర్శనగా ఆమర్చిన లేక ఇతరులకు ఆ వస్తువును కానుకగా ఇచ్చినచో మీరు మెప్పుపొందుతారు. మీ లాంటి గుణవంతులు, సృజనాత్మకతగలవారు, కళాకారులైన విద్యార్థులు అందరికి గర్వకారణం అవుతారు.

ఈ పాఠ్యపుస్తకంలోని కొన్ని పుటల చివర క్యూ.ఆర్.కోడ్‌లు ఇవ్వబడినవి. వీటి ద్వారా లభించిన సమాచారాన్ని కూడా మీరు చాలా ఇష్టపడుతారు. ఈ పాఠ్యపుస్తకాన్ని అర్థం చేసుకొంటున్నపుడు మీకు నచ్చిన భాగం, అదేవిధంగా అందులో ఇంకా ఏమి ఉండవలెనను దాని గురించి మీరు తప్పకుండా మాకు తెలియజేయండి. ఈ పాఠ్య పుస్తకం మీకు బాగా నచ్చుతుందని విశ్వసిస్తున్నాం.

విద్యా ప్రగతి సాధించుటకు మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

**(డా. సునిల్ మగర్)**

సంచాలకులు

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు

పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

పుణె

తేది: 16 మే, 2018

భారతీయ సౌర దినం: 26 వైశాఖం 1940

# ఉపాధ్యాయుల కోసం




పిల్లల సర్వతోముఖాభివృద్ధికై సహాయపడే **'కళాశిక్షణ, కార్యానుభవం, ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ'** అను మూడు విషయాల త్రిదళం మీ చేతికి అందిస్తున్నాం. పరస్పర సంబంధం కలిగిన ఈ మూడు విషయాలు కేవలం పాఠశాల విద్యలోనేగాక, జీవితాంతం మన వెన్నంటి ఉంటాయి. మన విద్య ఆనందమయం మరియు జీవితం అర్థవంతం అగుటలో వీటి భాగస్వామ్యం అమూల్యమైనది. ఒకటవ తరగతి నుంచే విద్యలో వాటి తోడు లభిస్తే 'ఆనందదాయక విద్య' అను ఉద్దేశ్యం సఫలీకృతమౌతుంది.

'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' అను ఆత్మీయత చూపించే పేరుగల పాఠ్యపుస్తకమే **'ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ, కార్యానుభవం, కళాశిక్షణ'** అను మూడు విషయాలు ఒకటవ తరగతి కొరకు ఏకీకృతంగా తయారు చేయబడిన పుస్తకం. అయితే అది కేవలం ఏకీకృతమైనది గాకుండా దీనిలోని మూడు విషయాలు కూడా ఒకదానితో ఒకటి ముడిపడియున్నాయన్న విషయం మన దృష్టికి వస్తుంది.




ఒకటవ తరగతి విద్యార్థులకు రాయడం, చదవడం అను క్రియలు అంతగా అవగతం కావు. కాని వారి చేతులు ఏదోఒక కృత్యం చేయుటకోసం తయారుగా ఉంటాయనునది దృష్టియందుంచుకొని ఈ పుస్తకంలో పదాలకంటే చిత్రాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. చిత్రపఠనం ద్వారా పిల్లలను మాటల్లోపెట్టి వారిద్వారా అవసరమైన కృత్యం, ఆట, చిత్రాంకనం, గానం మొదలగునవి చేయించండి. ఈ మూడు విషయాలను కూడా బోధించాలని ఆశించడమైనది.




ఈ పాఠ్యపుస్తకం కేవలం పిల్లలకొరకే ఉద్దేశించబడినది గావున అందులో పాఠ్యప్రణాళిక, విషయం మరియు ఉద్దేశాలు, క్షేత్రాలు, అన్ని ఉపక్రమాలు, వాటి కృత్యాలను పొందుపరచలేదు. కావున పాఠ్యపుస్తక సంస్థ ప్రచురించిన ఉపాధ్యాయ కరదీపిక (హస్తపుస్తిక) చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పుస్తకాలు పాఠ్యపుస్తక సంస్థ యొక్క అన్ని భాండాగారాలలో అందుబాటులో ఉన్నాయి. పాఠ్యపుస్తకంలో ఉదాహరణగా కేవలం ఒకే కృత్యం ఇవ్వబడింది. మిగిలిన అన్ని కృత్యాల, ప్రయోగాల మార్గదర్శనం కరదీపికలో ఇవ్వబడినవి. ప్రత్యక్ష అధ్యయన-అధ్యాపనం ప్రభుత్వం నిర్ణయించిన పీరియడ్ల ప్రకారం చేయండి. పాఠ్యపుస్తకంలో కళాశిక్షణ, కార్యానుభవం, ఆరోగ్యం మరియు శారీరక శిక్షణ అను మూడు

విషయాలు ఏకీకృతం అయినప్పటికి ప్రత్యక్ష అధ్యాపనం మాత్రం ఆయా విషయాలననుసరించి వేర్వేరుగా చేయండి. అదేవిధంగా ఈ మూడు విషయాలను భాష, గణితం, పరిసరాల అధ్యయనం అను విషయాలతో అనుసంధానం తప్పక చేయండి. సమయసూచిక (టైం టేబుల్)లో కూడా విషయాలవారిగా నిర్ణయింపబడిన పీరియడ్లు ఇవ్వవలెను. ప్రతి విషయం యొక్క పీరియడ్ వేరుగా ఉంటుంది. అధ్యయన-అధ్యాపనలకు మూల్యాంకనం జత చేయనిదే దాని పరిణామం తెలియరాదు. విషయ మూల్యాంకనం చేయునపుడు 'నిరంతర సమగ్ర మూల్యాంకన పద్ధతి'ని ఉపయోగించండి.

ఈ పాఠ్యపుస్తకాన్ని బోధిస్తున్నపుడు విద్యార్థుల ఇష్టాలకు అధిక ప్రాధాన్యతనివ్వండి. **'నా కృత్యం'**అను దానిలో విద్యార్థుల భాగస్వామ్యం అధికంగా ఉండాలి. ఉపాధ్యాయులు/తల్లిదండ్రులు అవసరమైనచో విద్యార్థులకు పరిమిత సహాయం చేయండి. పిల్లలు చాలా ఖచ్చితంగా చేయుట ఆశించబడలేదు. విద్యార్థులు వివిధ కృత్యాలలో ఆనందంగా భాగస్వాములు కాగలగాలి. దానినుంచి వారు స్వనిర్మితి గావించితిమన్న ఆనందాన్ని పొందగలగాలి. వారికి సులభంగా అనిపించాలి. కృత్యంకోసం వస్తువులు సులభంగా లభించేవిగా ఉండాలి. ఎందుకంటే ప్రతి పిల్లవాడు అందులో లీనమై రసాస్వాదన చేయాలి. ఇవ్వబడిన ఉపక్రమాలలో మార్పు చేసినను అభ్యంతరం లేదు. ఇవ్వబడిన 'నా కృత్యం' తోబాటు విద్యార్థుల వయస్సుననుసరించి వారికి ఇష్టమైన, తోచిన, నచ్చిన మరియు సులభంగా చేయగలిగినటువంటి కృత్యాలను ఇవ్వాలి. ప్రతి విద్యార్థి వేరు వేరు చిత్రాలు/బొమ్మలు తయారుచేయునట్లుగా చూడండి. భావవ్యక్తీకరణకు అధిక అవకాశం ఇవ్వండి. సాధ్యమైనంతవరకు లభ్యమయ్యే సాధన సామాగ్రి, భౌగోళిక పరిస్థితుల పరిమితులు మొదలగు వానిని ఆలోచించి ఉపక్రమాలను ఎన్నుకోండి. అందులో వెసలుబాటు మరియు విద్యా విలువలను మిశ్రమం చేయండి. 'ఆడుదాం, చేద్దాం, నేర్చుకొందాం' అను పుస్తకంలోని కృత్యాలు చేయించునపుడు భాష, గణితం విషయాలతో అనుసంధానం చేయడం ఆశించనైనది. మనలో అనేకులు ఈ విషయానికి సంబంధించిన వివిధ ఉపక్రమాలు, బోధనోపకరణాల తయారి మరియు వాటికి సంబంధించిన రచనలు చేసియున్నచో వాటి సమాచారాన్ని చిత్రాలతోసహా పాఠ్యపుస్తక సంస్థకు తప్పక పంపండి. మీ కొంగొత్త ఊహలు, ఉపక్రమాలను ఎల్లప్పుడు స్వాగతిస్తాము.

సృజనాత్మకమైన మరియు ఉత్సాహవంతులైన ఉపాధ్యాయులు ఈ పాఠ్యపుస్తకాన్ని తప్పక స్వాగతిస్తారని మా అభ్యాస మండలి విశ్వసిస్తుంది.

**అధ్యయన మండలి**

కళ, కార్యానుభవం మరియు ఆరోగ్యం-శారీరక శిక్షణ

పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

ఆడుదాం
Learning by Playing

చేద్దాం
Learning by Doing

నేర్చుకొందాం
Learning by Art







# విషయ సూచిక

## ఆడుదాం




| పాఠం పేరు | | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | ఆరోగ్యం | 01 |
| 2. | వివిధ కదలికలు మరియు సరియైన శారీరక స్థితులు | 06 |
| 3. | ఆటల పోటీలు | 17 |
| 4. | కౌశల్యాత్మకమైన క్రీడలు | 23 |
| 5. | వ్యాయామము | 28 |


## చేద్దాం




| పాఠం పేరు | | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | మౌలిక అవసరాల ఉపక్రమాలు | 31 |
| 2. | అభిరుచితో కూడిన కృత్యాలు | 40 |
| 3. | కౌశల్యాధారిత కృత్యాలు | 42 |
| 4. | ఐచ్ఛిక కృత్యాలు | 44 |
| 5. | సాంకేతిక క్షేత్రం | 60 |


## నేర్చుకొందాం




| పాఠం పేరు | | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | చిత్రం | 61 |
| 2. | శిల్పం | 72 |
| 3. | గానం | 74 |
| 4. | వాదనము | 77 |
| 5. | నృత్యం | 81 |
| 6. | నాట్యం | 86 |

# 1. ఆరోగ్యం

## 1.1 నా దినచర్య



సూర్యోదయానికి ముందులేవాలి



కాలకృత్యాలు తీర్చుకోవాలి.



పళ్ళుతోమాలి



స్నానము చేయాలి



తల దువ్వుకోవాలి



భోజనం చేయాలి



శుభ్రమైన దుస్తులు ధరించాలి.



పాఠశాలకు వెళ్ళాలి



మైదానంలో ఆడుకోవాలి.



చదువుకోవాలి



ఇంటిపనులు చేయాలి




నిద్రించాలి

## నా కృత్యం

**జతపరచుము :**












SZ22R4


చిత్రాలను పరిశీలించి వర్ణించమనండి. దైనందిన జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాధాన్యతను గూర్చి చెప్పండి. దైనందిన జీవితంలో ఈ అలవాట్లను పాటించమని చెప్పండి.

## 1.2 ఆహారం









విద్యార్థులకు కొన్ని సామాన్య నియమాలను చెప్పండి. ఉదాహరణకు వడ్డించిన ఆహారం పూర్తిగా భుజించమని చెప్పండి. ఆహారాన్ని వృధా చేయకుండా ఉండుటకై మార్గదర్శకత్వం చేయండి. భుజించునపుడు ఆహారాన్ని కిందవేయుట, చల్లుట చేయరాదు. అన్ని రకాల కూరగాయలు భుజించుటవల్ల కలుగు ఉపయోగాలను వివరించండి. తెరచి ఉంచిన ఆహార పదార్థాలను భుజించరాదు. ఋతువుల అనుసారంగా లభించు పండ్లను తినమని చెప్పండి. నీటిని ఎక్కువగా త్రాగమని చెప్పండి. హానికారక ఆహార సంబంధ సమాచారాన్ని ఇచ్చి వాటిని తినుట మానుకోమని చెప్పండి. భుజించుటకు ముందు చేతులను శుభ్రంగా కడగాలని చెప్పండి.

## 1.3 పరిశుభ్రత




ఇంటి గది



పాఠశాల పరిసరాలు



ఇంటి పరిసరాలు



తరగతి గది

### నా కృత్యం

- మీ గదులను పరిశుభ్రంగా ఉంచండి.
- మీ వస్తువులను సరియైన ప్రదేశంలో జాగ్రత్తగా ఉంచండి.
- ఇల్లు శుభ్రంగా ఉండేవిధంగా జాగ్రత్త వహించండి.
- పరిసరాలను శుభ్రంగా ఉంచండి.
- చెత్తను చెత్తకుండీలో వేయండి.
- వీధిలో చెత్త వేయరాదు.

చిత్రాలను పరిశీలించమనండి. ఆ కృత్యాలపై ముచ్చట్లద్వారా చర్చింపజేయండి. చిత్రాలలోని కృత్యాలను ప్రత్యక్షంగా చేయించండి. పరిశుభ్రమైన అలవాట్లపై ఎల్లప్పుడు దృష్టిని పెట్టమనండి.

# 2. వివిధ కదలికలు మరియు సరియైన శారీరక స్థితులు


## 2.1 వివిధ కదలికలు



సరళరేఖలో నడచుట



వృత్తాకారంలో మడమతో నడచుట




పాామువలె నడచుట.

పాదం అంచులపై నడచుట



### నా కృత్యం



- ఏ నడక మీకు చాలా బాగా నచ్చింది? ఆ ఆకారానికి ✓ గుర్తు పెట్టండి.

చిత్రాలను పరిశీలించమనండి. చిత్రాలలో చూపిన విధంగా నడచి చూపించండి. ఇవే కాకుండా వేరే నడకల రకాలను చూపించండి. శరీర సమతుల్యాన్ని నియంత్రణలో ఉంచుకొని నడవమని చెప్పండి. విద్యార్థులను జట్లుగా చేసి, నడకల పోటీలు నిర్వహించండి.



కాలు ముందుకు



కాలు వెనుకకు



కాలు కుడివైపుకు



కాలు ఎడమవైపుకు

## నా కృత్యం

చిత్రానికి రంగులు



చిత్రాలను పరిశీలించమనండి. చిత్రంలో చూపించిన విధంగా కృత్యాలను చేయించండి. నచ్చిన నడక నడుస్తూ స్థలాన్ని మారమని చెప్పండి.

## 2.2 అనుకరణాత్మకమైన కదలికలు (ప్రాణుల నడకలు)



కప్పగంతులు



ఏనుగు నడక



గుఱ్ఱపు నడక



ఒంటె నడక



నెమలి నడక

- చిత్రాలలో చూపించిన విధంగా ప్రాణులు మరియు పక్షులవలె కృత్యాలు (నడకలు) చేయండి.



కుందేలు



గుఱ్ఱము




నెమలి

చిత్రాలను పరిశీలించమనండి. చిత్రాలలో ఏయే ప్రాణులలాంటి నడకలున్నాయి. వాటిలో దేని నడక చాలా నచ్చిందో అడగండి.

## 2.3 కదలికలు (ఉన్నచోటనే ప్రాథమిక కదలికలు)




చేతులు నడుముపై పెట్టుకొని
కుడివైపు వంగుట



చేతులు నడుముపై పెట్టుకొని
ఎడమవైపు వంగుట



కాళ్ళు కదలించకుండా కుడివైపు తిరుగుట



కాళ్ళు కదలించకుండా ఎడమవైపు తిరుగుట



చేతులు పైకి




చేతులు సాగదీసి
పైకెత్తుట



చేతులు వెనకకు



చేతులు ముందుకు



మెడను వృత్తాకారంగా తిప్పుట




నడుము భాగాన్ని వృత్తాకారంగా తిప్పుట




మణికట్టునుండి చెతిని వృత్తాకారంగా తిప్పుట.



కాలి పాదాలను వృత్తాకారంగా మరియు అటునిటు తిప్పుట.



చేతులు నడుముపై పెట్టి ముందుకు వంగుట



చేతులు నడుముపై పెట్టి వెనుకకు వంగుట


చిత్రాలను పరిశీలించమనండి. చిత్రవర్ణన చేయించండి. చిత్రంలో చూపిన విధంగా కృత్యాలు చేయించుట. ఇలాంటి ఇతర కదలికలు చేయించుట. మెడను వేగంగా తిప్పరాదనే సూచన ఇవ్వండి. చిత్రాలలో చూపిన కృత్యాలను జట్టుగా చేయించండి.



మునివేళ్ళపై సమతుల్యాన్ని నిలుపుట



మడిమలపై సమతుల్యాన్ని నిలుపుట



చేతులు పక్కకు తీసుకొని వృత్తాకారంగా తిప్పుట



భుజముపై వేళ్ళను పెట్టి చేతిని వృత్తాకారంగా తిప్పుట



మడిమతో పాదమును తిప్పుట

SZAXSR

## 2.4 సాధనాలు మరియు సహాధ్యాయులతో చేయవలసిన కదలికలు.



బంతిని విసరుట




బంతిని పట్టుకొనుట




బంతిని చేత్తో త్రోయుట



బంతిని కాలితో తన్నుట





బంతిని కొట్టుట




బంతిని ఆపుట/నిలుపుట


ఇవే కాకుండా ఇతర సాధనాలతో కదలికల రకాలు చేయించవచ్చు. శరీర సమతుల్యాన్ని నియంత్రణలో ఉంచుకొని కదలికలు చేయమని చెప్పండి.











వివిధ సాధనాలతో పై కదలికలు చేయించండి. వివిధ పందెములు మరియు చిన్న ఆటలను ఆడించవచ్చు. విద్యార్థులకు అనుకూలంగా ఉండే కదలికలను ఎన్నుకొనండి. ఆడేటప్పుడు దెబ్బలు తగులకుండా జాగ్రత్త వహించాలి.

## 2.5 సరియైన శరీరస్థితి

సరియైన శారీరకస్థితికి ✓ అని మరియు తప్పు శారీరక స్థితికి ⊗ అని గుర్తు పెట్టండి.



నిటారుగా నిలబడుట




వంగి నిలబడుట



మోకాళ్ళను వంచుతూ బరువులెత్తుట

నడుమును వంచుతూ బరువులెత్తుట.



ఒకే భుజముపై సంచిని మోయుట.





రెండు భుజాలపై సంచిని మోయుట.




○ నిటారుగా నడచుట.



○ వంగి నడచుట.



○ బోర్లపడుకొనుట



○ వెల్లకిలా పడుకొనుట



○ వంగి బూట్ల లేసు కట్టుకొనుట.



○ కూర్చొని బూట్ల లేసు కట్టుకొనుట.

చిత్రాలను పరిశీలించమని చెప్పి సరియైన శరీరస్థితిని సూచించండి. తరగతి గది, ఇల్లు మొదలైన ప్రదేశాలలో ఎల్లప్పుడూ సరియైన శారీరక స్థితిని పాటించమనండి. నిలబడుట, కూర్చొనుట, నడచుట, చదువుట మొదలగు కృత్యాలు చేయునప్పుడు శరీరస్థితి ఎలా ఉండాలో దానికి సంబంధించిన చర్చ జరపండి.

## 2.6. వ్యాయామ కదలికలు



సావధాన్



విశ్రామ్

### తాళబద్ధమైన కవాతు



మూల స్థితి



చేతులు ముందుకు



చేతులు పైకి



చేతులు పక్కకు

చిత్రాలలో చూపించిన విధంగా శరీరకృత్యాలను చేయించండి.

# 3. ఆటల పోటీలు

## 3.1. మనోరంజనాత్మకమైన ఆటలు


చంచా-నిమ్మకాయ


ముక్కాళ్ళ పరుగు


కుంటిపరుగు



కళ్ళగంతలాట


ఊడలు ఊగుట


పట్టుకునే ఆట

### నా కృత్యం

చిత్రానికి



ఆటలు ఆడుతుండగా పిల్లలు పడిపోకుండా జాగ్రత్త వహించండి (ఆటస్థలము శుభ్రంగా ఉంచుట) ఆటల చిత్రాలను పరిశీలించమనండి. ఇలాంటి వివిధ ఆటలను ప్రత్యక్షంగా ఆడించండి.

## 3.2. కూర్చొని ఆడే ఆటలు



స్పర్శతో వస్తువులను గుర్తించుట.



ఉతుకో ఉతుకు


### నా కృత్యం

కింది ఆటల వివరాలను తెలుసుకొని ఆటలను ఆడండి.

**కూర్చొని ఆడే ఆటలు**

- స్పర్శతో వస్తువులను గుర్తించుట
- బొట్లు పెట్టుట
- దోసిలితో నీళ్ళు నింపుట
- చెవిలో ముచ్చట్లు చెప్పుట


## 3.3. స్థానిక మరియు సంప్రదాయక ఆటలు



సైకిల్ టైరు ఆట



బిళ్ళలాట



నీరు – బండ ఆట



కళ్ళగంతలాట


### నా కృత్యం


పై చిత్రాలలోనివే కాకుండా మీకు ఇష్టమైన ఆటలు ఆడండి.

చిత్రాలలోని ఆటలను వర్ణించమని చెప్పండి. వారి ఊరిలో ఆడే ఆటలకు సంబంధించిన వివరాలను చెప్పమనండి. ఇష్టమైన ఆటలను చెప్పమనండి. ఇలాంటి ఆటలను ప్రత్యక్షంగా ఆడించండి.

## నా కృత్యం

చిత్రాలకు రంగులు వేయండి.







## 3.4. వివిధ ఆటల - పోటీలు

### అవయవాలు చక్కగా వంగుటకు (ఫ్లెక్సిబిలిటీ) తోడ్పడే ఆటలు



భూమిపై 'V' ఆకారంలో కూర్చొని, ఎదురుగా ఉన్న పదార్థాలను ఎత్తుట.



బంతిని అందించు ఆట

### సమన్వయ ఆటలు



బంతి విసరుట పట్టుకొనుట



### వేగంగా ఆడేఆటలు



30 మీటర్ల పరుగు ఆట.




ముక్కాళ్ళ పరుగు పోటీ ఆట

## కండరాల పటుత్వము



తాడును లాగు ఆట



బలాన్ని ఉపయోగించు ఆట

## కండరాల బలం



భుజాలు ఢీ కొట్టుకొనుట




వీపుపై ఎత్తుకొనుట (ఉప్పుమూట)

వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించండి.


# 4. కౌశల్యాత్మకమైన క్రీడలు

## 4.1 జిమ్నాస్టిక్స్

ముందుకు పల్టీలు కొట్టుట



వెనుకకు పల్టీలు కొట్టుట




వీటిలో నచ్చిన కృత్యానికి ✓ అను గుర్తు పెట్టండి.

వెనుకకు పల్టీలు కొట్టుట ☐

ముందుకు పల్టీలు కొట్టుట ☐

చిత్రాలను పరిశీలించమని చెప్పండి. చిత్రాలలో చూపించిన విధంగా అంగ విన్యాసం చేయించండి.

## 4.2 అథ్లెటిక్స్



సరళరేఖలో పరుగెత్తుట

గెంతుతూ పరుగెత్తుట



వెనుకకు పరుగెత్తుట



మోకాళ్ళు నడుము వరకు (ముందుకు) ఎత్తుతూ పరుగెత్తుట.

చిత్రాలను పరిశీలించమనండి. చిత్రవర్ణన చేయించండి. మీకు ఇలా పరుగెత్తడం నచ్చిందా? అని ప్రశ్నించండి.

## 4.3 కౌశల్యాత్మకమైన ధృఢత్వము



తాడుతో ఎగురుట (స్కిప్పింగ్)



ఇటుకలపై సమతుల్యంగా నడచుట.




బిళ్ళంగోడు ఆట (చిల్లా కట్టె)

SZTPH2


## 4.4 ఆటల కౌశల్యాలు

### (1) బంతిని విసరుట



ఒక చేతితో విసరుట

### (2) బంతిని నెట్టుట




వంగి బంతిని ముందు ముందుకు నెట్టుట

వంగి బంతిని వెనుకకు వెనుకకు నెట్టుట

### (3) బంతిని పట్టుకొనుట




### (4) బంతిని ఇతరులతో కలిసి పట్టుకొనుట



### (5) బంతిని కొట్టుట



బ్యాటుతో బంతిని కొట్టుట




వివిధ ఆటల కౌశల్యములను అభ్యాసము చేయించండి. చేయి, కాలు, తలతో ఆడే వివిధ ఆటల కౌశల్యాలు తెలియజేయండి. సమయానుకూల ప్రత్యామ్నాయ సాధనాలను ఉపయోగించండి. విద్యార్థుల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోండి.



రింగును పట్టుకొనుట.



చేతితో నెట్టుట.



చేతితో లాగుట.

## నా కృత్యం


నచ్చిన ఆటకు ☑ అను గుర్తు పెట్టండి.

| చేతితో నెట్టుట | రింగును పట్టుకొనుట | కర్రను చేతితో లాగుట. |
|---|---|---|
| ☐ | ☐ | ☐ |

ఆటలు ఆడునప్పుడు విద్యార్థి పడిపోకుండా మరియు అతను గాయపడకుండా ఉండునట్లు జాగ్రత్తలు తీసుకోండి.
చిత్రాలను పరిశీలిస్తూ వర్ణిస్తూ చెప్పండి. చిత్రంలో చూపించిన విధంగా ఆటలు ఆడించండి.

# 5. వ్యాయామము


## 5.1 సూర్యనమస్కారములు



## 5.2 వివిధ శరీరస్థితులు

### (1) వీపుపై పడుకొని చేయు శరీరస్థితులు


కాళ్ళ సమతుల్యం నిలుపుట



కాళ్ళుపైకి పెట్టుట



కాసేపు విశ్రాంతిగా పడుకొనుట




నాగలి మాదిరిగా




### (2) కడుపుపై బోర్లా పడుకొని చేసే శరీరస్థితులు

నాగుపాము మాదిరిగా




T13KXP

మొసలి మాదిరిగా



పర్వతం మాదిరిగా



ధనుస్సు మాదిరిగా



నౌక మాదిరిగా



పద్మాసనము



చెట్టుమాదిరిగా



విద్యార్థులకు స్వయం నియంత్రణ నియములకు సంబంధించిన సర్వసాధారణ సమాచారాన్ని వివరించండి. దివ్యాంగులు మరియు అనారోగ్య విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి, వివిధ శరీరస్థితులను చేయించండి. యోగాసనాల తయారి కొరకు శరీరాన్ని ఒదుగుబాటుగా ఉండేవిధంగా వివిధ శరీరస్థితులను చేయించండి.

# 1. మౌలిక అవసరాల ఉపక్రమాలు

## అ) సంస్కృతి మరియు కార్య ప్రపంచ పరిచయం

### 1.1 వాన



చిటపట చిటపట వర్షపు నీరు
బిరబిర బిరబిర పాటగ మారు
గలగల గలగల పారెను నీరు
జరజర జరజర నిండెను ఏరు

జలజల జలజల చెట్లు తడిసెను
కిలకిల కిలకిల ఆకులు మురిసెను

టపటప టపటప జడివాన
పాట పాడెదము మురిపాన
వాన పాటల నీ సమయాన

### నా కృత్యం

బాల గేయాన్ని అభినయంతో పాడండి

వార్తా పత్రికలు, మాసపత్రికల నుండి అదేవిధంగా స్వంతంగా రచించిన బాల గేయాలు సేకరించండి. సరియైన ఉచ్చారణతో విద్యార్థులచే పాడించండి. ఉచ్చారణ స్పష్టంగా ఉండాలి. బాల గేయాలను సందర్భానుసారంగా పాడుటకు ప్రోత్సాహించండి.

## 1.2 కార్య ప్రపంచము




పరిసరాలలోని వివిధ పరిశ్రమల చిత్రాలను చూపించి, వాటి గురించి చెప్పండి. చిత్రవర్ణన చేయించండి.

## 1.3 పరిసరాల పరిచయం











చిత్రాలను పరిశీలించి దానిననుసరించి వర్ణించమని చెప్పండి. పరిసరాలలోని కూరగాయల బజారు, దుకాణాలు, పాఠశాల, ఆసుపత్రులు మొదలగు వాటిని సందర్శించి తరగతిలో స్వేచ్ఛగా చర్చా కార్యక్రమాన్ని నిర్వహించండి.

## 1.4 తరగతి అలంకరణ

మీకు ఏ తరగతి నచ్చుతుంది? దాని కింద ✓ అను గుర్తు పెట్టండి.?






తరగతి గదిని అలంకరించడానికి నేను ఉపయోగించిన వస్తువులు









### నా కృత్యం

తరగతి గదిని అలంకరిస్తున్నపుడు ఇంకా ఏయే వస్తువులను ఉపయోగించవచ్చును.
వాటి చిత్రాలను అంటించండి.


రెండు చిత్రాలను పోల్చి చూడండి. తరగతిని అలంకరిస్తున్నపుడు గోడలు, వరండా, మెట్లు, కిటికీలు ఇక్కడ వస్తువులను ఎలా ఏర్పాటు చేశారనే దానిపై చర్చను నిర్వహించండి. తరగతి అలంకరణ కొరకు వస్తువులను అతికింపజేయండి.

## 1.5 నీటిని త్రాగే పద్ధతి











### నా కృత్యం







చిత్రాలను పరిశీలించమని చెప్పి ప్రతి చిత్రంలోని నీటిని తాగే పద్ధతుల గురించి అడగండి. విద్యార్థులను చిత్రాలను గుర్తించమని చెప్పండి.

## (ఆ) జల సాక్షరత

### నీటి వనరులు



వానా వానా రావమ్మా

నేలను నీటితో తడుపమ్మా

బావులు, చెరువులు, నింపమ్మా

ప్రాణుల దాహం తీర్చమ్మా

### నా కృత్యం



పై చిత్రంలో కాకి–కడవ కనిపిస్తుంది. దానిపై కథ చెప్పండి.

చిత్రంలోని నీటి వనరులను గుర్తించమని చెప్పండి. చిత్రంలోని జంతువులను గుర్తించమని చెప్పండి.బాల గీతాలను వైయక్తికంగా, సామూహికంగా పాడించండి.

## నీటి ఉపయోగం

సరైనదా, సరైనదికాదా గుర్తించండి. సరైన చిత్రానికి ☑ ఇలాంటి గుర్తు, సరికాని చిత్రానికి ☒ ఇలాంటి గుర్తు పెట్టండి.













నీటి యొక్క సరైన ఉపయోగాన్ని చూపే చిత్రానికి ☑ ఇలాంటి గుర్తు మరియు సరికాని చిత్రానికి ☒ ఇలాంటి గుర్తు పెట్టండి.

## (ఇ) విపత్తుల నిర్వహణ

చిత్రాన్ని చూడండి మరియు గుర్తించండి.

















చిత్రాలద్వారా ఋతువులను పరిచయం చేయండి. చిత్రాలను పరిశీలించమని చెప్పండి. వానలు, వరదలు, తుఫానులు, సముద్ర ఉప్పెనలు, పిడుగులు, మేఘావృతమైన ఆకాశం, సూర్యోదయం, సూర్యాస్తమయం, చంద్రుడు, నక్షత్రాలు, ఆటుపోటులు, అడవులు మొదలగు ప్రకృతి విషయాల ద్వారా ప్రకృతిని పరిచయం చేయండి. ప్రశ్నలు అడిగి వర్ణనను రాబట్టండి.

## చిత్రాలను క్రమంగా అమర్చి కథను తయారు చేయండి.






T1CGZC


## నా కృత్యం

చిత్రాల ద్వారా కథను తయారు చేయండి.









చిత్రాలను సరైన క్రమంలో జతపరచమనండి. చిత్రాల ద్వారా కథను తయారు చేయించండి.

# 2. అభిరుచితో కూడిన కృత్యాలు

## (అ) రంగుల కాగితాలు





## (ఆ) రంగవల్లులు





## (ఇ) సేకరించుట




T1LD1Z

విద్యార్థులచేత వివిధ ఆకారాలను గీయించండి. గీసిన భాగంపై ఆకులు, పూవులు, రంగుల రాళ్ళు, శంఖువులు, ఆలిచిప్పలు, పొట్టు ఉపయోగించి కళాత్మక నిర్మాణం చేయించండి.


## (ఈ) అగ్గిపుల్లలతో వివిధ ఆకారాలు

### చేసి చూద్దాం పద

1




2


3




4


### నా కృత్యం

అభ్యాసం కొరకు ఆకారాలు

5








జిగురు లేక బంక సహాయంతో అభ్యాసంకోసం ఇచ్చిన ఆకారాలకు అగ్గిపుల్లలను అతికింపజేయండి.

# 3. కౌశల్యాధారిత కృత్యాలు

## (అ) నైసర్గిక వస్తువుల ముద్రలు





### నా కృత్యం

పండ్లు, కూరగాయల ముక్కలు, ఆకులు, గింజలు మొదలగు నైసర్గిక వస్తువులతోబాటు చేతివేళ్ళకు రంగు లేక సిరా పూసి ముద్రలు వేయండి.

T1V93M

విద్యార్థులను చిత్రంలోని ముద్రలు ఏ వస్తువులవో గుర్తించమని చెప్పండి. వారిని ఖాళీ స్థలంలో వివిధ వస్తువులు లేక చేతుల ముద్రలను వేయమని చెప్పండి. అందమైన ఆకృతులను తయారు చేయించండి.

## (ఆ) కాగితపు పంఖా తయారు చేయుట.



వార్తాపత్రిక/మాసపత్రికల కాగితాలను తీసుకోండి. సవ్యాపసవ్యాలుగా మడవండి. మడవడం పూర్తయిన తరువాత మధ్యలో మడవండి. లోపలి ప్రక్క పట్టీపై జిగురుపూసి అతికించండి. బయటి పక్క పట్టీలకు జిగురు సహాయంతో ఐస్‌క్రీం/వెదురు పుల్లలను అతికించండి. అతికించిన భాగం బాగా ఎండనీయండి. తరువాత పంఖాను విప్పండి.

# 4. ఐచ్ఛిక కృత్యాలు

## (అ) ఉత్పాదక క్షేత్రాలు

### (1) క్షేత్రం: ఆహారం

### 1.1 పరిసరాలలో తోటపని

వేర్వేరు కూరగాయల మరియు ఫలముల పేర్లను గుర్తించుట.



### నా కృత్యం

కూరగాయలు, ఫలముల చిత్రాలు మరియు ఫలముల విత్తనాలు సేకరించుట.

కూరగాయలు మరియు ఫలములను చిత్రాల ద్వారా పరిచయం చేయుట. ఫలముల గింజలను సేకరింపజేయుట.

## 1.2 కుండీలో మొక్కలు నాటుట

### వివిధ కుండీల పరిచయం




### నా కృత్యం

వేర్వేరు ఆకారంగల కుండీల చిత్రాలను సేకరించి అతికించుట.

కుండీల ఆకారాన్నిబట్టి వాటి పేర్లను విద్యార్థులకు తెలియజేయండి. రంగుల చిత్రాలు, వీడియోలను ఉపయోగించండి.

## 1.3 కుండీల ఆకారం మరియు మొక్కల పరిచయం

ఆకుకూరలు, కూరగాయలు మరియు పూలమొక్కలను కుండీలో నాటుట.



కూరగాయలు, ఆకుకూరలు, పూలమొక్కల యొక్క కుండీలలో నాటిన చిత్రాలను చూపండి.


## 1.4 పండ్ల ప్రక్రియ

### (అ) పండ్ల మార్కెట్ సందర్శనం - సంభాషణ చిత్రం



## నా కృత్యం

చిత్రాలకు రంగులు వేయుట.



విద్యార్థులను చిత్రాలను వర్ణించమని చెప్పండి. చిత్రాలకు రంగులు వేయించండి.

## (ఆ) చిత్రాలను చూచి పండ్లను గుర్తించుట




### నా కృత్యం

పండ్ల చిత్రాలను గీయండి, వాటికి రంగులు వేయండి.

విద్యార్థులను పండ్ల చిత్రాలను పట్టుకోనివ్వండి. చిత్రాన్ని గుర్తించే ఆటను ఆడనీయండి.

## 1.5 చేపల పెంపకం

### నీటిలోని జంతువుల పరిచయం



### నా కృత్యం

చేప యొక్క వివిధ అవయవాలను గుర్తించుట.




విద్యార్థులకు నీటిలో ఉండే జంతువులను చిత్రాల ద్వారా పరిచయం చేయండి. చేపయొక్క వివిధ అవయవాలను గుర్తించమని చెప్పండి.

## (2) క్షేత్రం: వస్త్రములు

### 2.1 వస్త్రఉత్పత్తి

చంటిగాడి కథ (చిత్రకథ)




చిత్రంలోని వస్త్రములకు సంబంధించిన సంభాషణను అభినయయుక్తంగా చెప్పించండి.

## నా కృత్యం

పత్తి మొక్కలను గమనించండి – సరైన క్రమం చూపండి.





పత్తి ఆకులు



పత్తి పువ్వు




పత్తి గింజలు


చిత్రాల క్రమాన్ని సరియైన పద్ధతిలో జతపరచండి.


## 2.2 ప్రాథమిక కుట్టుపని

ఋతువులు మరియు దుస్తులు









కుట్టుపనికి సంబంధించిన సాధనాలు

### నా కృత్యం

సూది, గుండీలు మరియు దారము – వీటి చిత్రాలను గీయండి.

ఋతువులు మరియు దుస్తుల చిత్రాలు చూపి, బట్టలను పరిచయం చేయండి. బట్టలు కుట్టుటకోసం ఉపయోగించే వస్తువులను పరిచయం చేయండి. మృదువైన, గరుకైన వివిధ రకాల బట్ట ముక్కల స్పర్శానుభవమును తెలపండి.

## దుస్తుల వివిధ భాగాలు


జతపరచి చూడండి.






## నా కృత్యం

రంగులు మరియు రంగు దారాలను జతపరచండి.








పెన్సిల్‌తో దుస్తులు మరియు వాటి భాగాలను జతపరచమని చెప్పండి. రంగులు మరియు దారం ఉండలను ఒకదానితో నొకటి సరియైన విధంగా జతపరచమని చెప్పండి.


## 2.3 బొమ్మలపని

చిత్రం మరియు కాగితపు అట్టద్వారా బొమ్మలు









### నా కృత్యం

వార్తాపత్రికలు, మాసపత్రికలు అందులోని రంగురంగుల చిత్రాలను సేకరించి వాటినుంచి వేళ్ళబొమ్మలు తయారు చేయుట.

వేళ్ళబొమ్మలు మరియు తోలుబొమ్మలు తయారు చేయు పద్ధతిని చెప్పండి మరియు వేరువేరు బొమ్మలను తయారు చేయించండి.

## 2.4 నారతో అల్లికపని

కొబ్బరి చెట్టు యొక్క వివిధ భాగాలు మరియు వాటి నుండి తయారగు వస్తువుల పరిచయం.



### నా కృత్యం

కొబ్బరి చెట్టును పరిశీలించి సొంతమాటలలో వర్ణించుట.

కొబ్బరి చెట్టునుంచి తయారగు వివిధ వస్తువుల పేర్లు చెప్పుట.

కొబ్బరి చెట్టుయొక్క వివిధ భాగాలను పరిచయం చేయండి. దానినుంచి తయారగు వివిధ వస్తువుల చిత్రాలను చూపి వర్ణనను చేయించండి.

## (3) క్షేత్రం: నివాసం

### 3.1 మట్టిపని

#### మట్టిపాట (బాలగేయం)

చిన్నారి బాబు ఏం చేస్తున్నావ్?
అమ్మా ముంగిట ఆడుకుంటున్నా!
మట్టిలో నీవు ఆడకుమా!
ఒళ్ళుకు మట్టి అంటుసుమా!!



అమ్మా ఏమిటి తొందర
ఆటగు చిందర వందర
ఆట లాడుకోనివ్వమ్మా
ఇంటికి ఇపుడే రానమ్మా

మట్టి బంతిని, మట్టి పిల్లిని
మట్టి కాకిని, మట్టి పిట్టను
మట్టి కుందేలును చేస్తున్నా
అమ్మా! పిలవకు ఆడుకుంటున్నా!!

---

### నా కృత్యం

బంకమట్టితో గుండ్రని, పొడవాటి, చతుర్భుజ ఆకారపు చిన్న-పెద్ద పూసలు తయారు చేయండి.

మట్టికి సంబంధించిన పాటలను సేకరించి, విద్యార్థులచే లయబద్ధంగా పాడించండి. తడిపిన బంకమట్టితో వివిధ ఆకారాలను తయారు చేయించండి.

## 3.2 వెదురు పని మరియు పేముపని

వెదురు చెట్లు మరియు వాటి ఉపయోగాలు.





వెదురు చెట్లను చిత్రంద్వారా పరిచయం చేయండి. వాటి వివిధ ఉపయోగాలను చెప్పమనండి.

## 3.3 పూలచెట్లు మరియు అందమైన చెట్లను నాటుట



### నా కృత్యం

ఎండిన పూలరెక్కలను అంటించి, శుభాకాంక్షలు/బహుమతి కార్డులను తయారు చేయండి.

వివిధ పూలను పరిచయం చేయండి. చిత్రవర్ణన చేయమని చెప్పండి. ఎండిన పూల రెక్కలు, పెన్సిల్ చెక్కిన పొట్టు అతికించి అలంకరణ చేయించండి.

## (ఇ) ఇతర క్షేత్రాలు

### వ్యవసాయానికి సంబంధించిన వృత్తులు
### (పశుపక్ష్యాదుల పెంపకం)




















### నా కృత్యం

చిత్రంలోని జంతువులు, పక్షుల అరుపుల అనుకరణను ప్రదర్శించండి.



పిల్లి



బాతు



కోడి


T2555A

చిత్రాలద్వారా జంతువులు-పక్షులను పరిచయం చేయండి. వాటి అరుపులను వినిపించండి. విద్యార్థులను జంతువుల, పక్షుల వ్యక్తిగత మరియు సామూహిక అరుపుల అనుకరణను ప్రదర్శించు అవకాశం ఇవ్వండి.

# 5. సాంకేతిక క్షేత్రం

## సమాచార, ప్రసార సాంకేతిక పరిజ్ఞానం

సమాచారమునందించు సాధనములు




## రవాణా భద్రత-సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగం






T2E16X

సమాచార, ప్రసార సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన సాధనాలను పరిచయం చేయండి. వాటి ఉపయోగాలను విద్యార్థులను చెప్పమనండి.
రవాణా భద్రతకు సంబంధించిన సమాచారాన్ని తెల్పండి.

# 1. చిత్రం

## 1.1 గొలుసులు గీయుట





### నా కృత్యం


రేఖలను గొలుసులుగా గీస్తున్నపుడు జరిగే చేతులు మరియు కన్నుల కదలికలు, ముఖంపై హావభావాలు, నోటితో కూనిరాగాలు తీయుట వంటివన్నియు అందమైన రేఖలు తయారగుటకు దోహదపడుతాయి. మనసుకు నచ్చిన విధంగా రేఖలను గీయమని చెప్పండి. అందులోని కొన్ని భాగాల్లో రంగులు వేయమని చెప్పండి.




## నా కృత్యం

## 1.2 బిందువుల ఆనందం


- ఆకారం




- చిత్రం



## నా కృత్యం








**బిందువులతో ఆకారం :** కాగితంపై కొంత దూరంలో రెండు బిందువులను పెట్టి వాటిని ఒకటి లేక రెండు రేఖలతో కలిపినచో క్రొత్త ఆకారం తయారగును. రెండు బిందువుల మాదిరిగానే మూడు, నాలుగు, ఐదు, ఆరు లేక అంతకంటె ఎక్కువ బిందువులను తీసుకొన్నచో సులభమైన ఆకారాలు తయారవుతాయి. అటువంటి ఆకారాలను విద్యార్థులు మిత్రులతో కలిసి జట్లుగా కూర్చొని తయారు చేయవచ్చును. తయారగు ఆకారాలకు నచ్చిన రంగులను వేయమని చెప్పండి.

**బిందువులతో చిత్రం:** ఒక తెల్లకాగితంపై కావలిసినన్ని బిందువులను పెట్టి ఆ బిందువులను కలుపుతూ ఏ యే ఆకారాలను తయారు చేయవచ్చునో కనుగొనమని చెప్పండి. తయారైన చిత్రానికి నచ్చిన రంగులు వేయమని చెప్పండి.

## 1.3 రేఖలతో గమ్మత్తు











### నా కృత్యం


చూపిన రేఖలను సాధన చేసినచో అందమైన రేఖలు గీయవచ్చును. తరువాత అది అందమైన చిత్రాలు గీయుటకు దోహదపడుతుంది. పై రేఖలను సాధన చేయుటకు పెన్సిల్, క్రేయాన్ పెన్సిళ్లు, స్కెచ్‌పెన్నులు , మార్కర్ పెన్నులు, పెన్నులు మొదలగు వాటిని ఉపయోగించవచ్చును.

## 1.4 సులభమైన ఆకారాలు



## నా కృత్యం





పైన కొన్ని సులభమైన ఆకారాలను పరిశీలించి అదే విధంగా మరికొన్ని వేరే విధమైన చిత్రాలను గీయమని చెప్పండి.

## 1.5 ముద్రణపని




## నా కృత్యం



పిల్లలకు రంగులతో ఆడుకోవడం ఇష్టం. రంగులు లేక సిరాను వేళ్ళకు రాసుకొని తెల్లకాగితంపై వేలిముద్రలను వేయించండి. వేలిముద్రల సహాయంతో అందమైన చిత్రాలను తయారు చేయించండి. వేలిముద్రల ఆకారంలో ప్రత్యేకమైన చిత్రాల ఆకారాలను కనుగొని వాటిని చిత్రించమని చెప్పండి.

## 1.6 నమూనా డిజైన్లు




## నా కృత్యం

ఆకులు, పూలు, వృత్తాలు, త్రిభుజాలు, వక్రరేఖలు చూసి నమూనా డిజైన్లు చేయవచ్చును. అందులో పై ఆకారాలను మున్ముందు గీయడం ఆశించనైనది. నా కృత్యంలో వాటికంటె కూడా వేరుగా ఉన్న డిజైన్లు తయారు చేయించవచ్చును.

## 1.7 రంగుపని




## నా కృత్యం




ఇవ్వబడిన గాలిబుడగల్లో, గాలిపటంలో నచ్చిన విధంగా వివిధ రంగులు నింపమని చెప్పండి.


## 1.8 శుద్ధలేఖనం-చూచిరాత




అక్షరాలు అందంగా వ్రాయగల్గడానికి బాల్యంనుంచి సాధన చేయడం అవసరం. ధ్వని యొక్క చిత్రరూపమే అక్షరం. చిత్రాలు రేఖలతో తయారవుతాయి. రేఖలు అందంగా వచ్చినట్లయితే అక్షరాలు అందంగా ఉంటాయి. సరళ అడ్డురేఖ, సరళ నిలువు రేఖ, వక్ర సరళరేఖ, గుండ్రని రేఖ మరియు అర్ధ వృత్త రేఖలను చక్కగా సాధన చేసినచో అక్షరాలు అందంగా వచ్చుటకు దోహదపడును.


## 1.9 నా మిత్రుల చిత్రాలు




















TADS13

ఈ చిత్రాలు పిల్లల స్వీయనిర్మితి కావున, చిత్రాలలో దోషాలను చూపకూడదు. చిత్రంలోని భావాలను గుర్తుపట్టండి.

## 1.10 నా చిత్రాలు

పైనున్న ఖాళీస్థలంలో నచ్చిన విధంగా చిత్రాలను గీయమని చెప్పండి.


# 2. శిల్పం

## 2.1 కాగితపు పని


### (1) చింపుట




### (2) నలుపుట



### (3) మతడ పెట్టుట





**చింపుట :** విద్యార్థులకు కాగితాలను చింపుట చాలా ఇష్టం. వారు కాగితాలను చింపునపుడు వచ్చే శబ్దాల ఆనందాన్ని కూడా పొందుతారు. పై విధంగా కాగితాన్ని చించి, అంటించి, కొలాజ్ చిత్రాలను తయారు చేయించండి.


**నలుపుట :** వేర్వేరు రంగు కాగితాలను తీసుకొని చింపి, నలిపివేసి వాటితో చిన్న-చిన్న గోళాలను చేయమని చెప్పండి. వారికి ఇష్టమైన సులభ ఆకారాలలో అంటించమని చెప్పండి.

**మడత పెట్టుట :** రెండు కాగితపు ప్లేట్లను తీసుకొని వాటితో పై విధంగా కృత్యం చేయమని చెప్పండి. అందమైన కాగితపు సంచి తయారు చేయించండి.

## 2.2 మట్టిపని

















పరిసరాలలో సులభంగా లభించే మట్టిని తీసుకొని దానిని నీటితో కలిపి, పిసికి, ముద్దగా తయారు చేసుకోమని చెప్పండి. తయారయిన మట్టి ముద్దనుంచి ఇష్టమైన వస్తువులు, ఆకారాలను తయారు చేయమని చెప్పండి.


# 3. గానం

## 3.1 అంకెల గేయం



1 2 3 4
అందరి కిష్టం పూవుల జిలుగు
5 6 7 8
సుందర సురుచిర నదీ తీరమిది
9 10 11 12
తెమ్మెర వీచగ రాలెను పండు
13 14 15 16
వృక్షము పక్షులతో నలరారు
17 18 19 20
నాట్యము నేర్పెను నెమలియె గురువై

గానంలో స్వరముల సహాయంతో సంగీతమయ ధ్వనులు నిర్మించ బడుతాయి. వివిధ వాయిద్యాల సహాయంతోనే గానం చేయవలెనను అవసరంలేదు. కాని సులభంగా, సొంత ఆనందంకోసం తీసిన కూనిరాగాలు కూడా గానం అని చెప్పవచ్చును. సాధనకోసం పాటలను పాడించండి.



## 3.2 అక్షర గేయం

అ ఆ ఆ ఆ ఆ


చేతిలో బుగ్గను ఊద్దాం పదా

ఇ ఈ ఈ ఈ ఈ

బుగ్గల ఆకారం చూడు పాపాయీ

ఉ ఊ ఊ ఊ ఊ

బుగ్గపై కూర్చుని వెళదాం షికారూ



## 3.3 గేయకథ

### కుందేలు మరియు తాబేలు

అనగనగా ఒక కుందేలు,
అదే అడవిలో ఒక తాబేలు.

కుందేలెంతో చురుకైనది,
తాబేలేమో తెలివైనది.

కుందేలన్నది పందెంకాద్దామా!
తాబేలన్నది పరుగెడదామా!

గెంతులతు పరుగిడె కుందేలు,
మెల్లన నడిచెను తాబేలు.

అటు నిటు పచ్చిక బాగుంది,
కుందేలది తిని పడుకుంది.

మెల్లగ సాగింది తాబేలు.
నిదురలో మునిగింది కుందేలు.

తాబేలు పందెం గెలిచింది,
కుందేలు తలను దించింది.




TAHJ4D

# 4. వాదనము


## 4.1 శబ్దముల/ధ్వనుల పరిచయం















వాదనము కొరకు కేవలం వాద్యమే కావాలి లేక వాద్యవాదనము (వాద్యాలను వాయించుట) చేయుటకు శాస్త్రీయ పరిజ్ఞానమే ఉండాలనే నిర్భంధం లేదు. అందుబాటులోనున్న ఏదేని వస్తువుపై ఎప్పుడైతే దెబ్బ వేస్తామో అప్పుడు సహజంగానే శబ్దం ఏర్పడుతుంది. అటువంటి స్వరూపంలోని శబ్దాన్ని కూడా గానం కొరకు ఉపయోగించుకోవచ్చును. విద్యార్థులకు అటువంటి శబ్దాలను వినిపించండి మరియు వారిని వివిధ పక్షుల, జంతువుల అరుపులను అరవమని చెప్పండి.


## 4.2 వాద్యాల పరిచయం




గంట



డోలు




డమరుకం




తాళాలు




పిల్లనగ్రోవి




లెఝీమ్



సన్నాయి




కాళ్ళగజ్జెలు



హార్మోనియం


చిత్రంలోని వాద్యాలను గుర్తించమని చెప్పండి. లభ్యతను బట్టి ఈ వాద్యాల శబ్దాలను వినిపించండి.




తాషా



తబలా




కంజర



మద్దెల (మృదంగం)

## 4.3 ఇతర శబ్దాలు/ధ్వనులు





TB6F61

మన పరిసరాలలో సులభంగా లభ్యమయ్యే వాద్యాలను సంక్షిప్తంగా పరిచయం చేయండి. అదేవిధంగా ఇరుగుపొరుగులో జరిగే వివిధ నైసర్గిక సంఘటనలు లేక వివిధ సందర్భాలలో నిర్మితమయ్యే శబ్దాలను పరిచయం చేయండి.

## 4.4 వాద్యాల చిత్రాలు

సులభంగా లభించే వాద్యాల చిత్రాలను సేకరించి వాటిని అంటించమని చెప్పండి మరియు వాటి పేర్లను అడగండి.


# 5. నృత్యం

## 5.1 తల మరియు మెడ కదలించుట
















పక్షుల కదలికలను పరిశీలించమని చెప్పండి. ఉదా. పిచ్చుక, చిలుక, కాకి మొదలగు పక్షులు మెడను ఎలా తిప్పుతాయో పరిశీలించండి. ఉదా. బాతు, కొంగ, నెమలి.

## 5.2 అరచేయి మరియు పిడికిలి




## 5.3 చేతుల కదలికలు










**అరచేయి మరియు పడికిలి : ఒకటి!**-అనగానే వేళ్ళను పూర్తిగా తెరచి అరచేతులను చక్కగా ఉంచండి. **రెండు!**-అనగానే వేళ్ళను మడచి పిడికిలి బిగించండి. రెండు అరచేతులను ముందుకు తీసుకొని **ఒకటి!**-ఎడమవైపున **రెండు!**-కుడివైపున తీసుకొని అర్ధవృత్తాకారంలో కదిలించండి. రెండు అరచేతులను ఒకటి లోపలి ప్రక్కకు, రెండవది బయటిప్రక్కకు అర్ధవృత్తాకారంలో తిప్పండి.

**చేతుల కదలికలు : ఒకటి!**- చేతిని మోచేతివద్ద మడచి పిడికిలిని భుజంవద్దకు తీసుకురండి. **రెండు!**- మళ్ళీ చేతిని వంచకుండ చక్కగా చాచండి. మొదట కుడిచేతితో తరువాత ఎడమ చేతితో ఇదే కృత్యాన్ని చేయండి. **ఒకటి** మరియు **రెండు** చప్పట్లకు రెండు చేతులను పక్కకు చాచి ఒకే సమయంలో **ఒకటి!**- రెండు చేతుల పిడికిళ్ళను భుజం వద్దకు మరియు **రెండు!**- చేతులను చక్కగా చాచు కృత్యాన్ని చేయండి. రెండు చేతులు పక్కకు చాచి, పక్షుల రెక్కల మాదిరిగా భుజంనుంచి పైకి కిందికి ఊపండి. చేతులను మోచేతినుంచి మడవకూడదు... అను విధంగా సూచనలు ఇవ్వండి - చేయించండి.

## 5.4 గిరగిరా తిరుగుట









పంఖా, కాగితపు చక్రం మరియు బొంగరం ఎలా తిరుగుతాయో పరిశీలించమని చెప్పండి. రెండు చేతులు పక్కకు చాచి తనచుట్టుతాను మెల్లమెల్లగా గుండ్రంగా తిరగండి. ఆ సమయంలో అరచేతిని తెరచి ఉంచండి.

## 5.5 గంతులు వేయుట

ఉన్నచోటనే గెంతుట



కప్పగంతులు





కుందేలు మాదిరిగా గెంతుట

## 5.6 చెట్లమాదిరిగా ఊగడం





**శరీర సమతుల్యాన్ని నిలుపుతూ ఉన్నచోటనే ఎగురుట:** నడుముపై చేతులు ఉంచుకొని రెండు కాళ్ళు ఒకేసారి పైకిలేపి ఉన్నచోటనే గెంతండి. ఎగురుతూ కాళ్ళను ఎడంగా చాచి నిలబడండి. మళ్ళీ పైకెగిరి కాళ్ళను దగ్గరకు తీసుకరండి.

**కప్ప గంతులు:** కప్పమాదిరిగా కూర్చొని నేలపై అరచేతులను ఆనించి ఎగరడం.

**కుందేలు మాదిరిగా ఎగరడం:** చేతులను చెవుల దగ్గరగా ఉంచి ముని వేళ్ళతో పైకెగరడం.

**చెట్లమాదిరిగా ఊగడం :** చెట్లు గాలికి కదలుతాయి. దానిని పరిశీలించమని చెప్పండి. అదేవిధంగా రెండు చేతులు పైకెత్తి అరచేతులను తెరచి వ్రేళ్ళను చాచి ఒకటి ఎడమవైపుకు రెండవది కుడివైపుకు (భుజంనుంచి) చేతులు ఊపడం.

## 5.7 సహాధ్యాయులతో కదలికలు









TBFB7N



**సామూహిక పనుల ప్రాముఖ్యత:** ఒకరిచేతుల నొకరు పట్టుకొని ఒకసారి కుడివైపుకు తరువాత ఎడమవైపుకు గుండ్రంగా తిరగండి. ఒకరిచేతులనొకరు పట్టుకొని **ఒకటి!**- పైకి ఎత్తండి, **రెండు!**- చేతులు కిందకు దించండి. **ఒకటి!**- స్వయంగా చప్పట్లు కొట్టండి, **రెండు!**- సహాధ్యాయి చేతులపై చప్పట్లు కొట్టండి.

**స్వేచ్ఛాయుత ఆవిష్కరణ:** బాలగేయాలపై స్వేచ్ఛాయుత కదలికలు చేయమని ప్రోత్సహించండి. పాఠ్యపుస్తకంలోని కవితలు మరియు జానపదగేయాలను నృత్యం చేస్తూ పాడమని చెప్పండి.

# 6. నాట్యం

## 6.1 ధ్వని అనుకరణ


(జంతువులు, పక్షులు, వాహనాలు)














వేర్వేరు జంతువులు, పక్షులు ఎలా ధ్వనులను చేస్తాయో పరిశీలించమని చెప్పండి. ప్రతి విద్యార్థి చేత వేర్వేరు ధ్వనులను అనుకరణ చేయించండి. చిత్రంలోని వాహనాల ధ్వనులు, అదేవిధంగా వాటి కూతల (హార్న్) ధ్వనుల అనుకరణ చేయించుట లేక వాహనాల ధ్వనిని గుర్తించుట.

## 6.2 పేరు, చిరునామా మరియు ఇష్టాన్ని చెప్పటం



## 6.3 అభివాదము



విద్యార్థులను జట్లుగా చేయండి. ప్రతి విద్యార్థి జట్టుముందు నిలబడి పూర్తిపేరు, చిరునామా మరియు తనకు ఏమి ఇష్టమో చెప్పాలి. సైనిక అభివాదము, (చేతులు జోడించి), నమస్కారము, కరచాలనము, ఆలింగనము, జండావందనము సెల్యూట్, బొమ్మ-తాతయ్యలకు నమస్కారము వంటి కృత్యాల సాధన చేయించండి.

## 6.4 సంభాషణ











TBP79B

విద్యార్థులను జతలుగా చేసి వారి ఊహానుసారం సంభాషణను నిర్వహించండి. ఉదా. బుగ్గలు అమ్మునతడు-పిల్లలు, దుకాణుదారు-కొనుగోలుదారులు, కూరగాయలు అమ్మువ్యక్తి-కొనుగోలుదారులు, ఇద్దరు మిత్రులు, కండక్టరు-ప్రయాణికులు మొదలగువారు.

किशोर — किशोर

# किशोरची वर्गणी भरा आता ऑनलाइन!
# वार्षिक वर्गणी ८० रुपये
# (दिवाळी अंकासह)

पुढील वेबसाईटला भेट द्या. www.kishor.ebalbharati.in

**किशोर: ज्ञान आणि मनोरंजनाचा अद्भुत खजिना**

**बालभारतीचे प्रकाशन**

महाराष्ट्रातील मुलांचे सर्वांत लोकप्रिय मासिक

४८ वर्षांची अविरत परंपरा





संपर्क : ०२०-२५७१६२४४

पाठ्यपुस्तक मंडळ, बालभारती मार्फत इयत्ता १ ली ते १२ वी ई-लर्निंग साहित्य (Audio-Visual) उपलब्ध...

- शेजारील Q.R.Code स्कॅन करून ई-लर्निंग साहित्य मागणीसाठी नोंदणी करा.
- Google play store वरून ebalbharati app डाऊनलोड करून ई लर्निंग साहित्यासाठी मागणी नोंदवा.

www.ebalbharati.in, www.balbharati.in

ebalbharati

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

खेळू, करू, शिकू – इयत्ता पहिली (तेलुगु माध्यम)

₹ 46.00

